ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ.20.09.2025 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు గుజరాత్ లో 34 వేల 200 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేస్తారు.
2. ఆపరేషన్ సిందూర్ లో భారత సైనిక దళాలు ప్రదర్శించిన సమన్వయం, ధైర్య సాహసాలను రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రశంసించారు.
3. ఆన్ లైన్ లో ఎవరూ ఒక్క ఓటును కూడా తొలగించలేరని ఎన్నికల సంఘం పునరుద్ఘాటించింది.
4. ఆసియా కప్ టి20 క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి జరిగిన గ్రూప్ A మ్యాచ్‌లో భారత్, ఒమన్‌పై 21 పరుగుల తేడాతో విజయం సాధించింది.

----------------

**PM GUJARAT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు గుజరాత్ లో పర్యటిస్తారు. గుజరాత్ లో జరిగే 'సముద్ర సే సమృద్ధి' కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా, భావ్‌నగర్‌లో 34 వేల 200 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేస్తారు. అనంతరం, సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ధోలేరాలో వైమానిక సర్వే నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఒక సమీక్ష సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. తర్వాత, లోథాల్‌లోని జాతీయ సముద్ర వారసత్వ సముదాయాన్ని నరేంద్ర మోదీ సందర్శిస్తారు. సముద్ర రంగాన్ని ప్రోత్సహించేందుకు, ప్రధానమంత్రి 7 వేల 870 కోట్ల రూపాయలకు పైగా

విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారని ప్రధానమంత్రి కార్యాలయం నిన్న ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

---------------------------

**EVE. RAJNATH - INDIA - PAK WAR**

ఆపరేషన్ సిందూర్ లో భారత సైనిక దళాలు ప్రదర్శించిన సమన్వయం, ధైర్య సాహసాలను రక్షణమంత్రి రాజ్ నాధ్ సింగ్ ప్రశంసించారు. దేశానికి విజయాలు ఎంతో దూర తీరాలు కావని, అలవాటైన విద్యేనని ఈ సంఘటన రుజువు చేసిందని అన్నారు. 1965 యుద్ధం జరిగి 60 ఏళ్లు అయిన సందర్భంగా కొత్త ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆ యుద్ధంలో పాల్గొన్న పెద్దలు, అమర సైనిక కుటుంబాలతో రాజ్ నాధ్ సింగ్ ముచ్చటించారు.

(బైట్ రాజ్ నాధ్ సింగ్)

**NSD**

---------------------------

**GST REFORMS-ELECTRONICS**

GST మండలి ప్రకటించిన కొత్త పన్ను రేట్లు ఎల్లుండి నుండి అమల్లోకి వస్తాయి. ఈనెల మూడో తేదీన జిఎస్టి మండలి ప్రకటించిన జీఎస్టీ సంస్కరణల వల్ల ఎలక్ట్రానిక్స్ రంగంలో అనేక మార్పులు ఏర్పడి, ప్రజలకు గణనీయంగా పన్ను భారం తగ్గుతుంది. గృహ, ఎలక్ట్రానిక్ వస్తువులపై GST రేట్లను తగ్గించడం ద్వారా ఎలక్ట్రానిక్స్ పరిశ్రమకు ఉపశమనం లభించింది. ఎయిర్ కండిషనర్లు, డిష్‌వాషర్లు, టెలివిజన్ లు, నాన్ టెలివిజన్ మానిటర్ల వంటి వస్తువులపై GST ని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారు. ఇది స్థానిక వ్యాపారాన్ని ప్రోత్సహించడంతో పాటు, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది.

**NSD**

---------------------------

**INDIA-UPU**

UAE-దుబాయ్‌లో జరిగిన 28వ UPU సమావేశం సందర్భంగా అంతర్జాతీయ పోస్టల్ యూనియన్ లోని పరిపాలనా మండలి, పోస్టల్ కార్యకలాపాల మండలికి భారత్ తిరిగి ఎన్నికైంది. ఇది పోస్టల్ రంగంలో మన దేశ నాయకత్వం, సంస్కరణలు, వినూత్న డిజిటల్ కార్యక్రమాలపై అంతర్జాతీయంగా మన దేశంపై ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. కాగా, భారత్ 1876 నుంచి UPUలో సభ్యదేశంగా ఉంటూ, అంతర్జాతీయ పోస్టల్ నెట్వర్క్ ను బలోపేతం చేయడంలో నిరంతరంగా తోడ్పడుతూనే ఉంది.

**NSD**

**---------------------------**

**I&B- SPECIAL CAMPAIGN**

పరిశుభ్రతను ప్రోత్సహించి, సమగ్ర కార్యాలయ వాతావరణాన్ని మెరుగుపరిచేందుకు సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ప్రత్యేక ప్రచారం 5.0 ప్రారంభిస్తుంది. నెల రోజుల పాటు జరిగే ఈ ప్రచారం వచ్చే నెల 2వ తేదీన ప్రారంభమై, 31 వరకు కొనసాగుతుంది. మొదటి దశలో, ప్రధాన సచివాలయంతో పాటు అన్ని మీడియా యూనిట్లు లక్ష్యాలను ఖరారు చేసి, పెండింగ్‌లో ఉన్న సూచనలను గుర్తించాలని, పరిశుభ్రత, స్థల నిర్వహణను మెరుగుపరచాలని మంత్రిత్వ శాఖ ఆదేశించింది.

**NSD**

**---------------------------**

**EC-VOTE DELETION**

ఆన్ లైన్ లో ఎవరూ ఒక్క ఓటును కూడా తొలగించలేరని ఎన్నికల సంఘం పునరుద్ఘాటించింది. కర్ణాటకలోని అలంద్‌లో ఓటర్లను తప్పుగా తొలగించలేదని కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. 2023 లో అనుమానస్పద ఓటింగ్ తొలగింపుపై తానే స్వయంగా FIR

నమోదు చేసినట్లు పేర్కొంది. ఎవరైనా తమ నియోజకవర్గ నుంచి వారి ఓటును తొలగించుకోవాలనుకుంటే, ఫారం 7 ను నింపి, ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని చెప్పింది. ఫారం 7 ను సమర్పించినంత మాత్రాన ఓటు తొలగించినట్టు కాదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఓటర్ల నమోదు నియమాలు 1960 ప్రకారం, బాధిత వ్యక్తికి నోటీసు జారీ చేయకుండా, వారి వాదన వినిపించుకునే అవకాశం ఇవ్వకుండా ఎవరి పేరును జాబితా నుండి తొలగించడం జరగదని ఎన్నికల సంఘం తెలిపింది.

**NSD**

---------------------------

**MEA BRIEFING**

ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా అంతమొందించేందుకు పటిష్టమైన, తీవ్రమైన చర్యలు చేపట్టాలని మన దేశం ప్రపంచానికి పిలుపునిచ్చింది. ఉగ్రవాదులతో పాకిస్తాన్ ప్రభుత్వం, సైన్యానికి సంబంధాలు ఉన్నాయన్న సంగతి ప్రపంచానికి తెలుసునని పేర్కొంది. పాకిస్థాన్లో ఉగ్రవాద స్థావరాలకు సంబంధించి ఇటీవల వెలుగులోకి వచ్చిన వీడియోల పై అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ కొత్త ఢిల్లీలో మీడియా ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ప్రతి దేశం సరిహద్దు తీవ్రవాదానికి, అనేక రూపాల్లో ఉన్న ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని జైశ్వాల్ సూచించారు. బ్రిక్స్, ఎస్ సి ఓ అనేక ఇతర వేదికల్లో జరిగే చర్చల్లో అంతర్జాతీయ ఉగ్రవాద నిర్మూలనకు అన్ని వైపుల నుంచి మద్దతు లభిస్తున్నదని తెలిపారు.

**(బైట్ జైష్వాల్)**

**NSD**

---------------------------

**మావోయిస్టు:**

ప్రపంచంలో, దేశంలో మారుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ప్రధానమంత్రి, హోంమంత్రి, సీనియర్ పోలీసు అధికారుల అభ్యర్థనల నేపధ్యంలో ఆయుధాలు విడిచి, ప్రధాన జీవన  స్రవంతిలో చేరాలని నిర్ణయించినట్లు నిషేధిత సిపిఐ (మావోయిస్ట్) తెలిపింది. సాయుధ పోరాటానికి తాత్కాలిక విరామం ఇవ్వాలని పార్టీ నిర్ణయించినట్లు సిపిఐ మావోయిస్ట్ పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు ఒక ఆడియో క్లిప్‌లో తెలిపారు. కేంద్ర హోంమంత్రి,  లేదా నిర్దేశించిన ప్రతినిధులతో చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

**(Soundbyte -మల్లోజుల వేణుగోపాల రావు)**

**NSD**

----------------------

**PM MEMENTOS E AUCTION**

PM మెమెంటోస్ ఇ-వేలం 2025కు దక్షిణ భారత రాష్ట్రాలు 100 కి పైగా ప్రత్యేక వస్తువులను అందించాయి. ఇ-వేలం ఏడవ ఎడిషన్‌లో దక్షిణ భారత రాష్ట్రాల నుండి అద్భుతమైన వస్తువులు వచ్చాయని సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వీటిలో కేరళ నుంచి 15 వస్తువులు, కర్ణాటక నుంచి 22, తమిళనాడు నుంచి 29, ఆంధ్రప్రదేశ్ నుంచి 27, తెలంగాణ నుంచి 7 వస్తువులున్నాయని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

---------------------------

**REV. PM-GREECE**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న గ్రీకు ప్రధానమంత్రి  కైరియాకోస్ మిత్సోటాకిస్‌తో ఫోన్ లో సంభాషించారు. ఈ సందర్భంగా, ఇరువురు నేతలు భారత్-గ్రీస్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసేందుకు,  ప్రాంతీయ శాంతి, సుస్థిరత కోసం తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. వాణిజ్యం, పెట్టుబడి, సాంకేతికత, షిప్పింగ్, రక్షణ, తదితర రంగాలలో, ముఖ్యంగా ద్వైపాక్షిక సంబంధాలలో వచ్చిన పరిణామాలను ఇరువురు నేతలు

స్వాగతించారు. పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

**NSD**

**---------------------------**

**REV. NT ASIA CUP**

ఆసియా కప్ టి20 క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి అబుదాబిలోని షేక్ జాయెద్ స్టేడియంలో జరిగిన గ్రూప్ A మ్యాచ్‌లో భారత్ 21 పరుగుల తేడాతో ఒమన్‌పై విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ 20 ఓవర్లలో 188 పరుగులు చేసింది. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, ఒమన్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. భారత్ తరపున హార్దిక్ పాండ్యా, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్ లు ఒక్కో వికెట్ పడగొట్టారు. అంతర్జాతీయ టి20 క్రికెట్ లో 64 మ్యాచ్‌లలో 100 వికెట్లు తీసి, అత్యంత వేగవంతమైన పేసర్‌గా ఘనత సాధించిన తొలి భారత బౌలర్‌గా అర్ష్‌దీప్ సింగ్ నిలిచాడు.

సూపర్ 4లో భాగంగా ఈరోజు దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌లో శ్రీలంక-బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

**---------------------------**

**TRIPTI :: SUSHMA MP-I**

**20.09.25**

**PM GUJARAT VISIT**

Prime Minister Narendra Modi will be on a day-long visit to Gujarat today. He will participate in 'Samudra se Samriddhi' event and inaugurate and lay the foundation stone of multiple development projects worth over 34 thousand 200 crore rupees at Bhavnagar. The Prime Minister will also address the gathering on the occasion. The projects to be launched today cater to multiple sectors including maritime, LNG infrastructure, renewable

energy, highways, healthcare and urban transport. Our correspondent reports, inauguration of Mumbai International Cruise Terminal at Indira Dock is one of the major projects to be launched today.

**(V/C - APARNA)**

***Among the Projects to be launched today, projects of the maritime sector alone are valued at over ₹7,800 crore. This includes major projects like a new cruise terminal in Mumbai, new container facilities at key ports in Kolkata and Paradip, and a Green Bio-Methanol Plant at Deendayal Port, which are set to improve cargo movement and trade. The new projects worth over ₹26,300 crore will be launched in Gujarat, which will include new energy plants like the LNG terminal at Chhara Port, and a major healthcare expansion at hospitals in Bhavnagar and Jamnagar and four-laning of 70 km of national highways. Taking forward the government's commitment to clean energy, the PM will virtually dedicate the fully solarised Dhordo village in Kutch. During his visit, the PM will also visit the National Maritime Heritage Complex at Lothal and will review its progress. He is also set to undertake an aerial survey of the massive Dholera industrial city. All these initiatives are expected to bring major economic growth and create new opportunities across the state.***

**APARNA KHUNT/AHMEDABAD/MAIL/0547**

**PARAS EP-I 19-09-2025**

**PM MEMENTOS E AUCTION**

South Indian states have contributed over 100 unique items to PM Mementos e-Auction 2025. Culture Ministry said in a statement that the seventh edition of the PM Mementos e-Auction features a vibrant collection from South India, including 15 items from Kerala, 22 from Karnataka, 29 from Tamil Nadu, 27 from Andhra Pradesh, and 7 from Telangana. These include a classic Tanjore painting of Lord Venkateswara Balaji, featuring the iconic deity adorned with 22-carat gold foil and semi-precious stones and a captivating frame depicting Lord Vishnu riding the elephant Gajendra. The auction is live online at pmmementos.gov.in until 2nd October. The e-Auction 2025 presents over 1,300 unique items from across the country. All proceeds from the auction will support the Namami Gange Project. <><><>

Suparna/2024

**PARAS NP-I 19-09-2025**

**INDIA-UPU**

India has been re-elected to the Council of Administration (CA) and the Postal Operations Council (POC) of the Universal Postal Union (UPU) during the 28th UPU Congress held in Dubai, United Arab Emirates. Ministry of Communications in a statement said that India's re-election reflects the confidence of the international community in India Post's leadership, reforms, and innovative digital initiatives. India has been a member of the UPU since 1876 and has consistently contributed to strengthening the global postal network. The Universal Postal Union, a specialised agency of the United Nations, is the primary forum for cooperation among postal sector stakeholders. The Council of Administration is responsible for policy, regulatory and governance matters, while the POC is the technical and operational body that drives the modernisation of postal services worldwide. The Ministry said that with this re-election, India will continue to play a proactive role in shaping the future of the global postal sector, driving innovation, inclusivity, and development. India has also expressed its intent to take on a leadership role within the Council of Administration during the forthcoming cycle.

Union Minister for Communication Jyotiraditya Scindia in a social media post said, this milestone reflects India's growing global leadership under the vision of Prime Minister Narendra Modi. He said, at the heart of this is the steadfast guidance of External Affairs Minister Dr S Jaishankar, whose relentless efforts and expertise were instrumental in securing this achievement. Mr Scindia said, together, Government continue to drive innovation, advance financial inclusion and champion sustainability in the postal sector.

He said, with the world's largest postal network serving 1.45 billion people, Bharat stands uniquely positioned to contribute to the UPU's mission of a modern, inclusive and resilient global postal system. He expressed gratitude to all member nations for their trust.

**<><>ANAND/ANUPAM/2138**

**JEETENDRA:KR NP-I 19.09.2025**

**GST REFORMS-ELECTRONICS**

In a landmark move towards simplifying the tax structure and easing the financial burden on citizens, Prime Minister Narendra Modi in his Independence Day address this year announced the next generation GST reforms. The new tax rates will be implemented from Monday. Today we will take a look at the potential impact of these reforms on the electronics appliances sector.

**VC-SAKLEN IN ENG/SHIVANG IN HINDI**

***The Government has announced a big relief for the Electronics industry by reducing GST rates on household electronic items. The Tax rate on items like Air Conditioners and Dishwashers has been brought down from 28 per cent to 18 per cent. The significant step will not just support localisation efforts but will also reduce import dependence. Similarly cut down of tax on Television and Non TV monitors has been slashed to 18 percent from the previously taxed 28 percent. The move will directly boost demand for these appliances, helping domestic producers expand the market size. Talking to Akashvani, a resident of Delhi, Shubhanan Misra, welcomed the new reforms. He said that this move will make household products more affordable and cheaper.***

***BYTE- SHUBHANAN MISHRA (GNR MAIL)***

***This rationalization under the next generation GST reforms is expected to stimulate demand for electronic items such as AC and large TVs, expanding the market size for domestic producers. This move will further expand opportunities for MSMEs in plastics, wiring, cooling systems, LED panels, and assembly services. The new reforms will come into effect from Monday onwards. With Rohan and Nitika Saklen Akhtar, Akashvani News, Delhi.***

**SAKLEN/2340HRS**

**TRIPTI::SUSHMA MP-I**

**20.09.25**

**EC-VOTE DELETION**

The Election Commission has reiterated that no deletion of any vote can be done online by any individual from the public. The Commission said, there has been no wrongful deletion of electors in Aland, Karnataka. It said, an FIR was registered by the authority of ECI itself in 2023 against

suspicious attempt of deletions. The Poll Body said, although elector of the constituency can fill Form 7 online to apply for deletion of an entry from that particular constituency, it does not mean that the entry gets automatically deleted merely by submitting the Form 7. It said, as per Registration of Electors Rules, 1960, no name is deleted from the roll without issuing a notice to the affected person and giving him an opportunity of being heard.

The Commission said, in the case of Aland, six thousand 18 applications in Form 7 for deletion were submitted online. On verification, only 24 applications were found to be genuine, while five thousand 994 were found to be incorrect. Accordingly, 24 applications were accepted. It said, suspecting the genuineness of such a large number of applications for deletion, an inquiry was conducted and subsequently an FIR was registered by Electoral Registration Officer, Aland.

In the case of Rajura in Chandrapur, Maharashtra, a total of seven thousand 792 applications for new voter registration were received. On verification, six thousand 861 applications were found invalid and got rejected. Suspecting the genuineness of such a large number of applications for addition, an inquiry was conducted by Electoral Registration Officer, Rajura and FIR was registered.

**<><> ANUPAM/0458**

**PARAS EP-1 19/09/2025**
**I&B- SPECIAL CAMPAIGN**

Ministry of Information and Broadcasting will roll out Special Campaign 5.0 to promote cleanliness and improve overall workplace environment in its offices. This month-long campaign will be launched on the 2nd of the next month which will continue till the end of October. Under the Preparatory Phase, all the Media Units along with the Main Secretariat, have been directed to finalize targets, identify pending references, and improve cleanliness and space management. Attention will be given to record management, disposal of outdated materials, e-waste and the beautification of offices. Since the inception of the Special Campaign in 2021, over 33 crore rupees revenue was generated. Between 2022 and 2024, about 10 lakh kilograms of scrap was disposed of, 12.9 lakh square feet of space was freed, and 1.69 lakh physical files were

weeded out. From Special Campaign 2.0 up to August 2025, a total of around 5 thousand outdoor campaigns were conducted and 12 thousand 605 spots were cleaned.

<><> RISHU/ 1919

**PARAS EP-I 19.09.2025**

**REV. PM-GREECE**

Prime Minister Narendra Modi today held a telephonic conversation with his Greek counterpart Kyriakos Mitsotakis. **During the call, both leaders reaffirmed their commitment to further strengthen India-Greece Strategic Partnership and for regional peace and prosperity.** They welcomed developments in bilateral relations across sectors such as trade, investment, technology, shipping, defence, security, connectivity and people-to-people ties. The two leaders also exchanged views on regional and global issues of mutual interest.

Meanwhile, Prime Minister Mitsotakis conveyed support for the early conclusion of a mutually beneficial India-EU Free Trade Agreement and for the success of the AI Impact Summit to be hosted by India in 2026. The leaders further agreed to remain in touch.

**<><>PALLAVI/RISHU/1952**

**JEETENDRA NP-II 19.09.2025**

**REV. NT ASIA CUP**

In Cricket, India defeated Oman by 21 runs in their final Group A match of the Asia T20 Cup 2025 at the Sheikh Zayed Stadium in Abu Dhabi tonight. Chasing a target of 189 runs, Aamir Kaleem and Hammar Mirza chipped in with half-centuries to take Oman to 167 runs for the loss of four wickets in the twenty overs. For India, Hardik Pandya, Arshdeep Singh, Harshit Rana and Kuldeep Yadav took a wicket each. It was a memorable day for Arshdeep Singh as he became the quickest pacer to reach the mark of 100 T20I wickets, in 64 matches, and first India bowler to do so.

Earlier, Indian skipper Suryakumar Yadav won the toss and opted to bat first. Sanju Samson scored 56 runs and Abhishek Sharma made valuable 38 runs anchored the innings, which helped India to put on 188 for 8 in the stipulated twenty overs. Sanju Samson was declared Player of the Match. Shah Faisal, Aamir Kaleem and Jiten Ramanandi picked up two wickets each for Oman.

Sri Lanka will take on Bangladesh in the first match of Super 4s at Dubai International Cricket Stadium tomorrow. The match will start at 08 PM Indian Standard Time.

India has already qualified for the Super 4s, coming into the game with their wins against UAE and Pakistan, and Oman, who are out of contention because of the losses to the same sides. India will take on Pakistan in their first Super 4 encounter on Sunday at Dubai International Cricket Stadium.

**NET/0034HRS**